# ఆలయ చరిత్ర

శ్రీ గణపతి ఆలయములోని మూలరూపము క్రీ// శ// 1824 ప్రాంతములో ప్రస్తుత గణపతి ఆలయములోని నవగ్రహ ఉపాలయ సమీపములో ఒక పాతబావి యందు సైనికాదికరులకు లభ్యంకాగా వారు ఆమూర్తికి పూజలు నిర్వహించినట్లు చరిత్ర చెబుతున్నది. తదుపరి కాలములో శ్రీవారి ఆలయ సమీపములో రైల్వేస్టేషన్ నిర్మాణము జరిగినపుడు ఆప్పటి రైల్వే అధికారులు ప్రస్తుతము ఉన్న గర్భాలయ నిర్మాణము గావించి బావిలో లభ్యమైన శ్రీ గణపతి స్వామిని ప్రతిస్టగావించి నిత్యదూప దీప నైవేద్యములతో స్వామిని అరాదించారు. 1976 సం//ములో శ్రీశ్రీశ్రీ పుష్పగిరి పీఠాధిపతులు శ్రీవిద్యానృసింహ భారతిస్వామివారిచే రాజగోపురము మహాకుంభాభిషేకము, 1980 సంవత్సరములో శ్రీఉమామహేశ్వర శ్రీఉమాహేశ్వరి ఆలయ ప్రతిస్ట, 1985 సంవత్సరములో శ్రీశ్రీశ్రీ శృంగేరి పీఠాధిపతులు భారతీతీర్త స్వాములవారి కరకమలములతోను. తదుపరి 19-02-2010 రోజున కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీజయేంద్ర సరస్వతి శంకరాచార్వుల సువర్ణ హస్తములతో వివిద ప్రతిస్టలతో పాటు మహాకుంభాభిషేకము జరుపుకొని భక్తుల పాలిట ఇస్టదైవముగా ఒప్పారుచున్నది నేటి శ్రీగణపతి దేవాలయము ఇట్టి ఆలయము 1968 సంవత్సరములో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రుభుత్వంవారి అజమాయిసికి వచ్చిననాటి నుండి ఎన్నోవినూత్న కట్టడములతో భక్తకోటిని అలరించుచున్నది. పెక్కు సుందర నిర్మాణములతో శ్రీ ఉమామహేశ్వరి సహిత శ్రీ ఉమామహేశ్వరుడు శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి, నవగ్రహసహిత శ్రీఆంజనేయస్వామివారి ఆలయ మరియు సరాహుకేతు నీలకంఠ విరద నారాయణి కుబ్జిక సహిత సర్పబంద

విగ్రహ మందిరముతో పరివేష్టితుడైన శ్రీ గణపతి స్వామివారు సికింద్రాబాదు జంటనగరాలతోబాటు యావత్ భారతదేశము నందలి భక్తుల కోరికలు తీర్చుచుచూ వారిని ఆశీర్వదించుచూ లోకకళ్యాణము గావించుచున్నారు.